శిక్షను చూచునపుడు పశ్చాత్తాపమును దాఁచుదురు. మఱియు అవిశ్వాసుల మెడలలో పట్టాలు వేయుదుము. వారు
చేయుచున్న కర్మల ఫలితమే వారు పొందుదురు. 34. మఱియు మేము భయపెట్టువానిని ఏ పురమునందు పంపితిమో
ఆపురము నందలి సంపదలుగల నాయకులు "మీకు నొసంగిపంపఁబడిన ధర్మములను మేము నమ్మము" అని
పలుకుచుండిరి. 35. మఱి "మేము మీకంటెను ఎక్కువ ధనమును సంతానమునుగలవారము. మఱిమేము
శిక్షింపఁబడము" అని పలుకుచుండిరి. 36. నా ప్రభువు తాను కోరిన వారికి విశాలముగా ఆహారము నొసంగును.
మఱి కోరిన వారికి తక్కువగా నొసంగును. కాని పెక్కుమంది జనులు గ్రహింపరు అని ఓ ప్రవక్త! పలుకుఁము. 37.
మఱియు ఓ విశ్వాసులారా! మీ ధనములను మీసంతానములును మా యొద్ద మీ దర్జాను సమీపింపఁజేయునట్టివి
కావు. కాని ఎవరు విశ్వసించి సత్కార్యములు చేయుదురో వారి కర్మలకు ఫలితము రెండింతలున్నది. మఱి వారు
(స్వర్గ) మేడలలో సురక్షితముగానుందురు. 38. మరెవరు మా వాక్యముల విషయము (ప్రవక్తను) లొంగఁదీయవలెనని
ప్రయత్నించుచున్నారో వారు శిక్షలో పట్టువడుదురు. 39. నా ప్రభువు తన దాసులలో తాను కోరినవారికి విశాలముగా
ఆహారము నొసంగును. మఱి తాను కోరినవారికి తక్కువగా నొసంగును. మఱియు మీరు ఖర్చుచేయుదానికి బదులు
ఆతఁడు ఒసంగును. మఱి ఆతఁడే అందఱికంటె శ్రేష్టముగ ఆహారము నొసంగువాఁడు అని ఓ ప్రవక్త! పలుకుము.
40. మఱియు ఆ దినమున దేవుఁడు వారందఱిని సేకరించును. మరల ఆతఁడు దేవదూతలతో "ఏమి! వీరు
మిమ్ము ఆరాధించుచుండిరా!" అని పలుకును.

41. ఖాలూ-సుబ్-హానక-అన్‌త-వలియ్యునా-మిన్-
దూనిహిమ్-బల్-కానూ-యత్-బుదూనల్-జిన్న-అక్-
సరుహుమ్-బిహిమ్-మూమినూన్. 42. ఫల్-యౌమ-
లాయమ్-లికు-బత్-జుకుమ్-లి-బత్-జిన్-నఫ్-తేన్-
వలా-జర్రన్-వ-నఖూలు-లిల్లజీన-జలమూ-జూఖూ-
తేజాబన్నా-రిల్-లతీ-కున్-తుమ్-బిహా-తుకజ్-జిబూన్.
43. వ-ఇజా-తుత్లా-తలైహిమ్-ఆయాతునా-బయ్యినాతిన్-
ఖాలూ-మాహాజా-ఇల్లా-రజు-లున్-యురీదు-అన్-
యసుద్దకుమ్-తమ్మా-కాన-యత్-బుదు-ఆబా-ఉకుమ్-
వఖాలూ-మాహాజా-ఇల్లా-ఇఫ్-కుమ్-ముఫ్-తరన్-
వఖాలల్-లజీన-క-ఫరూ-లిల్-హఖ్ఖి-లమ్మా-జా-
అహుమ్-ఇన్-హాజా-ఇల్లాసిహ్-రుమ్-ముబీన్ 44. వమా-
ఆతైనాహుమ్-మిన్-కుతుబిన్-యద్-రుసూనహా-వమా-
అర్-సల్నా-ఇలైహిమ్-ఖబ్‌లక-మిన్-నజీర్. 45. వ-కజ్-
జబల్-లజీన-మిన్-ఖబ్-లిహిమ్-వమా-బలగూ-మిత్-
షార-మా-ఆతైనా-హుమ్-ఫ-కజ్-జబూ-రుసులీ-ఫకైఫ-
కాన-నకీర్. 46. ఖుల్-ఇన్నమా-అఇజుకుమ్-బి-వాహి-
దతిన్-అన్-తఖూమూ-లిల్లాహి-మస్‌నా-వ-ఫురాదా-
సుమ్మ-తత-ఫక్కరూ-మా-బి-సాహిబి-కుమ్-మిన్-జిన్న-
తిన్-ఇన్-హువ-ఇల్లా-నజీరుల్-లకుమ్-బైన-యదై-
తజాబిన్-షదీద్. 47. ఖుల్-మా-సఅల్-తుకుమ్-మిన్-
అజ్-రిన్-ఫహువ-లకుమ్-ఇన్-అజ్-రియ-ఇల్లా-
తలల్లాహి-వహువ-తలా-కుల్లి-షైఇన్-షహీద్. 48. ఖుల్-
ఇన్నరబ్బీ-యఖ్-జిఫు-బిల్-హఖ్ఖి-తల్లాముల్-గుయూబ్

ومن يقنت ٢٢ ٤٣٤ سبا ٣٤

قَالُوْا سُبْحٰنَكَ اَنْتَ وَلِيُّنَا مِنْ دُوْنِهِمْ ۚ بَلْ كَانُوْا يَعْبُدُوْنَ
الْجِنَّ ۚ اَكْثَرُهُمْ بِهِمْ مُّؤْمِنُوْنَ ﴿٤١﴾ فَالْيَوْمَ لَا يَمْلِكُ بَعْضُكُمْ
لِبَعْضٍ نَّفْعًا وَّلَا ضَرًّا ۗ وَنَقُوْلُ لِلَّذِيْنَ ظَلَمُوْا ذُوْقُوْا عَذَابَ
النَّارِ الَّتِيْ كُنْتُمْ بِهَا تُكَذِّبُوْنَ ﴿٤٢﴾ وَاِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيٰتُنَا
بَيِّنٰتٍ قَالُوْا مَا هٰذَآ اِلَّا رَجُلٌ يُّرِيْدُ اَنْ يَّصُدَّكُمْ عَمَّا كَانَ
يَعْبُدُ اٰبَآؤُكُمْ ۚ وَقَالُوْا مَا هٰذَآ اِلَّآ اِفْكٌ مُّفْتَرًى ۗ وَقَالَ
الَّذِيْنَ كَفَرُوْا لِلْحَقِّ لَمَّا جَآءَهُمْ ۙ اِنْ هٰذَآ اِلَّا سِحْرٌ مُّبِيْنٌ ﴿٤٣﴾
وَمَآ اٰتَيْنٰهُمْ مِّنْ كُتُبٍ يَّدْرُسُوْنَهَا وَمَآ اَرْسَلْنَآ اِلَيْهِمْ قَبْلَكَ
مِنْ نَّذِيْرٍ ﴿٤٤﴾ ۗ وَكَذَّبَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۙ وَمَا بَلَغُوْا مِعْشَارَ
مَآ اٰتَيْنٰهُمْ فَكَذَّبُوْا رُسُلِيْ ۫ فَكَيْفَ كَانَ نَكِيْرِ ﴿٤٥﴾ قُلْ اِنَّمَآ ع ٥ ١١
اَعِظُكُمْ بِوَاحِدَةٍ ۚ اَنْ تَقُوْمُوْا لِلّٰهِ مَثْنٰى وَفُرَادٰى ثُمَّ
تَتَفَكَّرُوْا ۫ مَا بِصَاحِبِكُمْ مِّنْ جِنَّةٍ ۗ اِنْ هُوَ اِلَّا نَذِيْرٌ لَّكُمْ
بَيْنَ يَدَيْ عَذَابٍ شَدِيْدٍ ﴿٤٦﴾ قُلْ مَا سَاَلْتُكُمْ مِّنْ اَجْرٍ
فَهُوَ لَكُمْ ۗ اِنْ اَجْرِيَ اِلَّا عَلَى اللّٰهِ ۚ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ
شَهِيْدٌ ﴿٤٧﴾ قُلْ اِنَّ رَبِّيْ يَقْذِفُ بِالْحَقِّ ۚ عَلَّامُ الْغُيُوْبِ ﴿٤٨﴾

منزل ٥

41. నీవు పరమపవిత్రుఁడవు. నీతోనే మాకు సంబంధముగలదు. వీరితో లేదు. అట్లుకాదు. వీరు జిన్నాతులను ఆరాధించుచుండిరి. వీరిలో పెక్కుమంది వారియందు విశ్వాసము గలిగియున్నారు అని దేవదూతలు విన్నవింతురు. 42. కావున "ఈ దినము మీరు ఒకరికొకరు లాభముగాని నష్టముగాని చేయు అధికారము మీకు లేదు" అని అవిశ్వాసులతోఁ జెప్పఁబడును. మఱియు "మీరు తిరస్కరించుచున్న అగ్ని శిక్ష రుచి చూడుఁడు" అని పాపాత్ములతో మేము పలుకుదుము. 43. మఱియు మా స్పష్టమైన వాక్యములు వారి యెదుట పఠింపఁబడునపుడు వారు ఈ మనుష్యుఁడు మీ తాతముత్తాతలు ఆరాధించుచున్న వాని నుండి మిమ్ము ఆటంకపరచుటకు కోరుచున్నాఁడు అని పలుకుదురు. మఱి యిది కల్పించుకొన్న అసత్యమున్నది అని వారు పలుకుదురు. మఱియు అవిశ్వాసులు ఈ సత్యము వారి యొద్దకు వచ్చినపుడు దానిఁగూర్చి యిది స్పష్టమైన జాలవిద్య యున్నది అని పలుకుదురు. 44. మఱియు వారు పఠించుటకు వారికి మేము గ్రంథముల నొసంగియుండలేదు. మఱియు మేము నీకు పూర్వము. వారిని భయపెట్టువానిని వారి యొద్దకు పంపియుండలేదు. 45. మఱియు వారికి పూర్వమున్న వారును (ప్రవక్తలను) తిరస్కరించియున్నారు. మేము వారికి నొసంగియున్న దానిలో పదింట ఒక భాగమును వారు పొందలేదు. మరల వారు నా ప్రవక్తలను తిరస్కరించిరి. కావున ఎట్లు వారికి నా శిక్ష గలిగెనో (చూడుఁడు). 46. "నేను మీకు ఒక బోధమాత్రము చేయుచున్నాను అదే మన దేవుని కొఱకు మీరు ఇద్దరిద్దఱుగాను ఒక్కొక్కరుగాను నిలిచి బాగుగ యోచింపుఁడు. మీతోనున్న ఈతనికి పిచ్చిలేదు అను విషయము మీరు తెలిసికొనఁగలరు. అతఁడు మీకు ఘోరశిక్ష రాకమునుపే, దానిని(గూర్చి మిమ్ము భయపెట్టుచున్నాఁడు. 47. "నేను మీతో నేమైన (మతప్రచారమునకుఁగాను) ప్రతిఫలము అడిగియున్నచో అది మీరే యుంచుకొనుఁడు. నా ప్రతిఫలము దేవునిపై నున్నది. మఱియు అతఁడు. ప్రతి వస్తువునకు సాక్షిగా నున్నాఁడు" అని ఓ ప్రవక్త! పలుకుము. 48. "నా ప్రభువు సత్యమును పంపుచున్నాఁడు. అతఁడు సర్వరహస్యముల నెఱుంగువాఁడు" అని ఓ ప్రవక్త! పలుకుము.

49. ఖుల్-జాఅల్-హేఖ్ఖు-వమా-యుబ్దిఉల్-బాతిలు-వమా-యుఈద్. 50. ఖుల్-ఇన్-జేలల్తు-ఫఇన్నమా-తిజిల్లు-తలా-నఫ్సీ-వ-ఇ-నిహ్-తదైతు-ఫ-బిమా-యూహీ-ఇలయ్యా-రబ్బీ-ఇన్నహూ-సమిూఉన్-ఖరీబ్. 51. వలౌ-తరా-ఇజ్-ఫజిఊ-ఫలా-ఫౌత-వ-ఉఖిజూ-మిమ్-మకానిన్-ఖరీబ్. 52. వ-ఖాలూ-ఆమన్నా- బిహీ వ - అన్నా - లహు ముత్-తనావుషు-మిమ్-మ కానిమ్ - బఈద్. 53. వఖద్-కఫరూ-బిహీ-మిన్-ఖబ్లు-వ-యఖ్-జిఫూన-బిల్-గైబి-మిమ్-మకానిమ్-బఈద్. 54. వ-హీల-బైనహుమ్--వబైన-మా-యష్-తహూన-కమా-ఫు ఇల- బి-అష్-యా-ఇహిమ్-మిన్-ఖబ్లు-ఇన్నహుమ్-కానూ-ఫీషక్-కిమ్మురీబ్

**సూరయె ఫాతిర్, మక్కీ, రుకూ-5, ఆయతెఁ-45**

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం.

1. అల్-హేమ్దు-లిల్లాహి-ఫాతి-రిస్-సమావాతి-వల్-అర్జీ-జాఇలిల్- మలాఇకతి-రుసులన్-ఉలీ-అజ్-నిహేతిమ్-మస్నా-వ-సులాసే-వ-రుబాతి-యజీదు-ఫిల్-ఖల్ఖి-మా-యషాఉ-ఇన్నల్లాహ-తలా-కుల్లి-షైఇన్-ఖదీర్. 2. మా-యఫ్-తహిల్లాహు-లిన్నాసి-మిర్-రహ్-మతిన్-ఫలా-ముమ్-సిక-లహా-వమాయుమ్సిక్-ఫలా-ముర్-సిల-లహూ-మింబతీ-దిహీ-వ-హువల్-అజీ జుల్-హేకీమ్. 3. యా-అయ్యు-హన్నా-సుజ్-కురూ-నిత్-మతల్లాహి-అలైకుమ్-హల్-మిన్-ఖాలి-ఖిన్-గైరుల్లాహి-యర్-జుఖు-కుమ్-మినస్-సమాఇ-వల్-అర్జీ-లా-ఇలాహ-ఇల్లా-హువ-ఫఅన్నా-తూఫకూన్.

ومن يقنت ٢٢ ٤٣٥ فاطر ٣٥

قُلْ جَاءَ الْحَقُّ وَمَا يُبْدِئُ الْبَاطِلُ وَمَا يُعِيدُ ﴿٤٩﴾ قُلْ إِن
ضَلَلْتُ فَإِنَّمَا أَضِلُّ عَلَىٰ نَفْسِي وَإِنِ اهْتَدَيْتُ فَبِمَا يُوحِي
إِلَيَّ رَبِّي إِنَّهُ سَمِيعٌ قَرِيبٌ ﴿٥٠﴾ وَلَوْ تَرَىٰ إِذْ فَزِعُوا فَلَا فَوْتَ
وَأُخِذُوا مِن مَّكَانٍ قَرِيبٍ ﴿٥١﴾ وَقَالُوا آمَنَّا بِهِ وَأَنَّىٰ لَهُمُ
التَّنَاوُشُ مِن مَّكَانٍ بَعِيدٍ ﴿٥٢﴾ وَقَدْ كَفَرُوا بِهِ مِن قَبْلُ
وَيَقْذِفُونَ بِالْغَيْبِ مِن مَّكَانٍ بَعِيدٍ ﴿٥٣﴾ وَحِيلَ بَيْنَهُمْ وَبَيْنَ مَا
يَشْتَهُونَ كَمَا فُعِلَ بِأَشْيَاعِهِم مِّن قَبْلُ إِنَّهُمْ كَانُوا فِي شَكٍّ مُّرِيبٍ ﴿٥٤﴾

سورة فاطر مكية

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ
الْحَمْدُ لِلَّهِ فَاطِرِ السَّمَاوَاتِ وَالْأَرْضِ جَاعِلِ الْمَلَائِكَةِ رُسُلًا
أُولِي أَجْنِحَةٍ مَّثْنَىٰ وَثُلَاثَ وَرُبَاعَ يَزِيدُ فِي الْخَلْقِ مَا يَشَاءُ إِنَّ اللَّهَ
عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿١﴾ مَّا يَفْتَحِ اللَّهُ لِلنَّاسِ مِن رَّحْمَةٍ فَلَا مُمْسِكَ
لَهَا وَمَا يُمْسِكْ فَلَا مُرْسِلَ لَهُ مِن بَعْدِهِ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿٢﴾
يَا أَيُّهَا النَّاسُ اذْكُرُوا نِعْمَتَ اللَّهِ عَلَيْكُمْ هَلْ مِنْ خَالِقٍ غَيْرُ اللَّهِ
يَرْزُقُكُم مِّنَ السَّمَاءِ وَالْأَرْضِ لَا إِلَٰهَ إِلَّا هُوَ فَأَنَّىٰ تُؤْفَكُونَ ﴿٣﴾

منزل ٥

49. సత్యము వచ్చెను. మఱియు అసత్యము ఎద్దియును చేయఁజాలదు. మఱి తిరిగి రాను జాలదు" అని ఓ ప్రవక్త! వలుకుము. 50. నేను సన్మార్గము తప్పిపోయినచో నాయాత్మకు నష్టమునకుఁగాను నేనే మార్గముతప్పినవాఁడనగుదును. మఱి నేను సన్మార్గమందున్నచో నా ప్రభువు నాకు పంపు (ఖురాను) సందేశము యొక్క భాగ్యము వలననున్నాను. నిశ్చయముగా దేవుఁడు సర్వము వినువాఁడును చాల సమీపించియున్నవాఁడును" అని ఓ ప్రవక్త! పలుకుము. 51. మఱియు వారు భయకంపితులై పాఱిపోయి తప్పించుకొను వీలులేకయుండి సమీపములోనే పట్టువడునపుడు వారిని నీవు చూచినచో భయంకరమైన దృశ్యము చూచెదవు. 52. మఱియు (అపుడు) వారు మేము సత్యమును విశ్వసించితిమి అని పలుకుదురు. మఱి ఎట్లు వారు ఇంత దూర ప్రదేశమునుండి అందుకొనఁగలరు. 53. మఱి దీనికి పూర్వము వారు అసత్యమును తిరస్కరించియున్నారు. మఱి వారు వాస్తవములేనట్టి సత్యదూరముమైన మాటలను వదరుచుండిరి. 54. మఱియు వీరికి పూర్వము గడచిన వీరివంటివారితో నెట్లు చేయఁబడునో అట్లు వీరిమధ్యను వీరి కోరికల మధ్యను అడ్డువేయఁబడును. వారిని సంకటములోపడవేయు గొప్ప సందేహములో వారు పడియుండిరి.

సూరయె ఫాతిర్. మక్కీ 35, 45 వాక్యములు.

అమిత దయగలవాడును ప్రేమించువాడునగు అల్లాః పేర

1. ఆకాశములను భూమిని సృష్టించువాఁడును, దేవదూతలను సందేశము అందఁజేయువారలఁగా నియమించువాఁడును అగు దేవునికే సర్వస్తోత్రములున్నవి. ఆ దేవదూతలు రెండేసి, మూడేసి మఱియు నాలుగేసి ఱెక్కలుగలవారలు. దేవుఁడు సృష్టిలో తాను కోరునది హెచ్చుగాఁజేయును. నిశ్చయముగా దేవుఁడు సర్వము చేయు శక్తిగలిగియున్నాఁడు. 2. దేవుఁడు జనులకుఁగాను దయచేయు అనుగ్రహమును ఎవఁడును ఆటంకపఱపఁజాలఁడు. మఱి అతఁడు పంపక ఆపియుంచిన దాని పిదప నెవఁడును దానిని పంపఁజాలఁడు. మఱియు అతఁడే సర్వశక్తుఁడును వివేచనాపరుఁడును. 3. "ఓ జనులారా! మీ పైనున్న దేవునియనుగ్రహమును జ్ఞప్తిచేయుఁడు. ఆకాశమునుండియు భూమినుండియు దేవుఁడు దప్ప వేఱు సృష్టికర్త మీకు ఆహారము నొసంగునట్టివాఁడుగలఁడా! అతఁడు దప్ప వేఱు ఆరాధింపఁదగిన యాతఁడు లేఁడు. మఱి మీరు ఎక్కడ మరలిపోవుచున్నారు.

4. వ-ఇన్-యుకజ్-జేబూక-ఫఖద్-కుజ్-జేబత్-
రుసులుమ్-మిన్-ఖబ్-లిక-వ-ఇలల్లాహి-తుర్-జ ఉల్-
ఉమూర్. 5. యా-అయ్యు-హన్నాసు-ఇన్న-వత్-దల్లాహి-
హఖ్-ఖున్-ఫలా-తగుర్-రన్న-కుముల్-హయా-తుద్-
దున్యా-వలా-యగుర్-రన్నకుమ్-బిల్లాహిల్-గరూర్. 6.
ఇన్నష్-షైతేన-లకుమ్-తేదువ్వున్-ఫత్-తఖిజూహు-
తేదువ్వన్-ఇన్నమా-యంద్-ఊ-హిజ్-బహూ-లి-
యకూనూ-మిన్-అస్-హాబిస్-సఈర్. 7. అల్లజీన-కఫరూ-
లహుమ్-అజాబున్-షదీదున్-వల్లజీన-ఆమనూ-వ-
తమిలుస్ సాలిహాతి-లహుమ్-మగ్-ఫిరతున్-వ-అజ్ రున్-
కబీర్. 8. అఫ-మన్-జుయ్యిన-లహూ-సూఉ-తేమ-లిహీ-
ఫ-రఆహు-హసనన్-ఫఇన్నల్లాహ-యుజిల్లు-మన్-
యషాఉ-వ-యహ్దీ-మన్-యషాఉ-ఫలా-తజ్-హబ్-నఫ్-
సుక-తలైహిమ్-హసరాతిన్-ఇన్నల్లాహ-తలీముమ్-బిమా-
యస్-నఊన్. 9. వల్లాహుల్-లజీ-అర్-సలర్-రియాహ-
ఫతుసీరు-సహాబన్-ఫ-సుఖ్నాహు-ఇలా-బలదిమ్-
మయ్యితిన్-ఫ-అహ్-యైనా-బిహిల్-అర్జ-బత్ద-
మౌతిహా-కజా-లికన్-నుషూర్. 10. మన్-కాన-యురీ-
దుల్-ఇజ్-జత-ఫ-లిల్లాహిల్-ఇజ్జతు-జమీ-తన్-
ఇలైహి-యస్-అదుల్-కలిముత్-తయ్యిబు-వల్-తమ-
లుస్-సాలిహు-యర్ఫఉహూ-వల్లజీన-యమ్ కురూనస్-
సయ్యిఆతి-లహుమ్-అజా-బున్-షదీదున్-వమక్రు-ఉలా
ఇక-హువ-యబూర్. 11. వల్లాహు-ఖలఖకుమ్-మిన్-
తురాబిన్-సుమ్మ-మిన్-నుత్-ఫతిన్-సుమ్మజతలకుమ్-
అజ్వాజన్-వమా-తహ్-మిలు-మిన్-ఉన్-సా-వలాతజఉ-
ఇల్లా బి-ఇల్-మిహీ-వమా-యుతమ్మరు-మిమ్-ము-
తమ్మ-రిన్-వలా-యున్-ఖసు-మిన్-ఉమురిహీ-ఇల్లా-ఫీ-
కితాబిన్-ఇన్న జాలిక-తలల్లాహి-యసీర్.

ومن يقنت ٢٢ ٤٣٦ فاطر ٣٥

وَإِن يُكَذِّبُوكَ فَقَدْ كُذِّبَتْ رُسُلٌ مِّن قَبْلِكَ وَإِلَى اللَّهِ تُرْجَعُ
الْأُمُورُ ﴿٤﴾ يَا أَيُّهَا النَّاسُ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ فَلَا تَغُرَّنَّكُمُ الْحَيَاةُ
الدُّنْيَا وَلَا يَغُرَّنَّكُم بِاللَّهِ الْغَرُورُ ﴿٥﴾ إِنَّ الشَّيْطَانَ لَكُمْ عَدُوٌّ فَاتَّخِذُوهُ
عَدُوًّا إِنَّمَا يَدْعُو حِزْبَهُ لِيَكُونُوا مِنْ أَصْحَابِ السَّعِيرِ ﴿٦﴾ الَّذِينَ
كَفَرُوا لَهُمْ عَذَابٌ شَدِيدٌ وَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَهُم
مَّغْفِرَةٌ وَأَجْرٌ كَبِيرٌ ﴿٧﴾ أَفَمَن زُيِّنَ لَهُ سُوءُ عَمَلِهِ فَرَآهُ حَسَنًا فَإِنَّ
اللَّهَ يُضِلُّ مَن يَشَاءُ وَيَهْدِي مَن يَشَاءُ فَلَا تَذْهَبْ نَفْسُكَ
عَلَيْهِمْ حَسَرَاتٍ إِنَّ اللَّهَ عَلِيمٌ بِمَا يَصْنَعُونَ ﴿٨﴾ وَاللَّهُ الَّذِي أَرْسَلَ
الرِّيَاحَ فَتُثِيرُ سَحَابًا فَسُقْنَاهُ إِلَىٰ بَلَدٍ مَّيِّتٍ فَأَحْيَيْنَا بِهِ الْأَرْضَ
بَعْدَ مَوْتِهَا كَذَٰلِكَ النُّشُورُ ﴿٩﴾ مَن كَانَ يُرِيدُ الْعِزَّةَ فَلِلَّهِ الْعِزَّةُ
جَمِيعًا إِلَيْهِ يَصْعَدُ الْكَلِمُ الطَّيِّبُ وَالْعَمَلُ الصَّالِحُ يَرْفَعُهُ وَ
الَّذِينَ يَمْكُرُونَ السَّيِّئَاتِ لَهُمْ عَذَابٌ شَدِيدٌ وَمَكْرُ أُولَٰئِكَ هُوَ
يَبُورُ ﴿١٠﴾ وَاللَّهُ خَلَقَكُم مِّن تُرَابٍ ثُمَّ مِن نُّطْفَةٍ ثُمَّ جَعَلَكُمْ
أَزْوَاجًا وَمَا تَحْمِلُ مِنْ أُنثَىٰ وَلَا تَضَعُ إِلَّا بِعِلْمِهِ وَمَا يُعَمَّرُ مِن
مُّعَمَّرٍ وَلَا يُنقَصُ مِنْ عُمُرِهِ إِلَّا فِي كِتَابٍ إِنَّ ذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرٌ ﴿١١﴾

منزل ٥

4. మఱియు వారునిన్ను తిరస్కరించినచో నీకు పూర్వము గడచిన ప్రవక్తలు కూడ తిరస్కరింపఁబడిరి. మఱి అన్ని విషయములు దేవుని యొద్దకు పోయి చేరవలసియున్నది 5. ఓ జనులారా! నిశ్చయముగా దేవుని వాగ్దానము సత్యమైనది. కావున ఇహలోక జీవితము మిమ్ము మోసపుచ్చగూడదు. మఱియు దేవునివైన విషయములు పుట్టించును. అతనికి అడ్డుపడువాఁడెవఁడును లేఁడు. 6. నిశ్చయముగా సైతాను మీకు శత్రువు. కావున మీరు వానిని శత్రువుగా నెంచుచుండుఁడు. అతఁడు తన అనుచరులు నరకనివాసులగుటకుఁగాను వారిని పిలుచుచున్నాఁడు. 7. తిరస్కరించిన వారలకు ఘోరమైన కఠినశిక్ష యున్నది. ఎవరు విశ్వసించి సత్కార్యములు చేసిరో వారికి క్షమాపణయును గొప్ప పుణ్యఫలితమును గలదు. 8. మఱి ఒకనికి వాని చెడ్డపని వానికి మంచిదిగా కనుపించునట్లుగా చేయఁబడగా వాఁడు దానిని మంచిదిగా తలంపసాగెనో వాఁడును చెడ్డపనిని చెడ్డదిగా తలంచువాఁడును సరిసమానులు కాఁగలరా! కావున దేవుఁడు తాను కోరిన వారిని మార్గమునుండి తప్పించుచున్నాఁడు. మరి తాను కోరిన వారికి సన్మార్గము చూపును. కావున వారి విషయము చింతించి నీ ప్రాణము పోఁగూడదు. వారు చేయు అన్ని కర్మలు దేవునికిఁ దెలియును. 9. మఱియు దేవుఁడు గాలులను పంపుచున్నాడు. ఆ పిదప అవి మేఘముల నెత్తుచున్నవి. ఆ పిదప మేము మేఘమును ఎండిపోయిన దేశమునకు తోలుచు దానిచే చచ్చిన నేలను బ్రతకించుచున్నారము. ఇటులే తిరిగి సజీవులగుట గలదు. 10. ఎవఁడు గౌరవము కోరునో (అతడు దేవుని యొద్ద కోరవలెను. ఎందుకన,) దేవునికే సర్వగౌరవమున్నది. అతని యొద్దకే మంచి వాక్యము ఎక్కిపోవుచున్నది. మఱిమంచి కార్యము దానిని పైకి నెక్కించుచున్నది. మఱెవరు చెడ్డచెడ్డకుట్ర (యత్నము)లు చేయుదురో వారికి కఠిన శిక్షయున్నది. మఱి వారికుట్ర నశించిపోవును. 11. మఱియు దేవుఁడు మిమ్ము మట్టితో పుట్టించెను. మరల వీర్యబిందువుతో సృజించెను. మరల మిమ్ము జతలు జతలుగాఁజేసెను. మఱి అతనికిఁ దెలియనిదే ఏ స్త్రీ యును గర్భము దాల్చదు మఱి కనదు. ఒకని వయస్సు ఎక్కువగా నగునదియును తక్కువగా నగునదియున్న గ్రంథములోనున్నది. ఇది దేవునికి చాల సులువైనది.

12. వమా-యస్-తవిల్-బహ్‌రాని-హాజా-అజ్‌బున్-
ఫురాతున్-సాఇ-గున్-షరాబుహూ-వహాజా-మిల్-హున్-
ఉజాజున్-వమిన్-కుల్లిన్-తాకులూన-లహ్‌మన్-
తరియ్యన్-వతస్-తఖ్-రిజూన-హిల్-యతన్-తల్-
బసూనహా-వ-తరల్-ఫుల్‌క-ఫీహి-మవాఖిర-లి-తబ్-తగూ-
మిన్-ఫజ్‌లిహీ-వ-ల-అల్లకుమ్-తష్-కురూన్. 13.
యూలిజుల్-లైల-ఫిన్-నహారి-వ-యూలిజున్-నహార-
ఫిల్‌లైలి-వ-సఖ్-ఖరష్-షమ్‌స-వల్-ఖమర-కుల్లున్-
యజ్‌రీ-లి-అజలిమ్-ముసమ్మన్-జాలికుముల్లాహు-
రబ్బుకుమ్-లహుల్-ముల్‌కు-వల్లజీన-తద్-ఊన-మిన్-
దూనిహీ-మా-యమ్‌లికూన-మిన్-ఖిత్‌మీర్. 14. ఇన్-
తద్‌ఊహుమ్--లాయస్-మఊ-దుఆ-అకుమ్-వలౌ-
సమిఊ-మస్-తజాబూ-లకుమ్-వ-యౌమల్-ఖియామతి-
యక్-ఫురూన-బిషిర్-కికుమ్-వలా-యునబ్బి-ఉక-మిస్లు-
ఖబీర్. 15. యా-అయ్యు-హన్నాసు-అన్-తుముల్-
ఫుఖరాఉ-ఇలల్లాహి-వల్లాహు-హువల్-గని యుల్-హమీద్.
16. ఇన్-య-షా-యుజ్-హిబ్-కుమ్-వ-యాతి-బిఖల్-
ఖిన్-జదీద్. 17. వమా-జాలిక-అలల్లాహి-బి-అజీజ్. 18.
వలా-తజీరు వాజిరతున్-విజ్‌ర-ఉఖ్ రా-వ ఇన్-తద్- ఉ-
ముస్-ఖలతున్-ఇలా-హిమ్-లిహా-లాయుహ్-మల్-
మిన్‌హు-షైఉన్-వలౌ-కాన-జా-ఖుర్బా-ఇన్నమా-తున్-
జిరుల్-లజీన-యఖ్-షౌన-రబ్బహుమ్-బిల్‌గైబి-వఅఖా-
ముస్‌సలాత-వమన్-తజక్కా-ఫ ఇన్నమా-యత-జక్కా లి-
నఫ్-సిహీ-వ ఇలల్లాహిల్- మసీర్.

ومن یقنت ۲۲ ۴۳۷ فاطر ۳۵

وَمَا يَسْتَوِي الْبَحْرٰنِ هٰذَا عَذْبٌ فُرَاتٌ سَآئِغٌ شَرَابُهٗ وَ
هٰذَا مِلْحٌ اُجَاجٌ ؕ وَمِنْ كُلٍّ تَاْكُلُوْنَ لَحْمًا طَرِيًّا وَّتَسْتَخْرِجُوْنَ
حِلْيَةً تَلْبَسُوْنَهَا ۚ وَتَرَى الْفُلْكَ فِيْهِ مَوَاخِرَ لِتَبْتَغُوْا مِنْ
فَضْلِهٖ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿۱۲﴾ يُوْلِجُ الَّيْلَ فِي النَّهَارِ وَيُوْلِجُ النَّهَارَ
فِي الَّيْلِ ۙ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ ۖ كُلٌّ يَّجْرِيْ لِاَجَلٍ مُّسَمًّى ؕ
ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ لَهُ الْمُلْكُ ؕ وَالَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِهٖ مَا
يَمْلِكُوْنَ مِنْ قِطْمِيْرٍ ﴿۱۳﴾ اِنْ تَدْعُوْهُمْ لَا يَسْمَعُوْا دُعَآءَكُمْ ۚ وَلَوْ
سَمِعُوْا مَا اسْتَجَابُوْا لَكُمْ ؕ وَيَوْمَ الْقِيٰمَةِ يَكْفُرُوْنَ بِشِرْكِكُمْ ؕ
وَلَا يُنَبِّئُكَ مِثْلُ خَبِيْرٍ ﴿۱۴﴾ يٰۤاَيُّهَا النَّاسُ اَنْتُمُ الْفُقَرَآءُ اِلَى
اللّٰهِ ۚ وَاللّٰهُ هُوَ الْغَنِيُّ الْحَمِيْدُ ﴿۱۵﴾ اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ
وَيَاْتِ بِخَلْقٍ جَدِيْدٍ ﴿۱۶﴾ وَمَا ذٰلِكَ عَلَى اللّٰهِ بِعَزِيْزٍ ﴿۱۷﴾ وَ
لَا تَزِرُ وَازِرَةٌ وِّزْرَ اُخْرٰى ؕ وَاِنْ تَدْعُ مُثْقَلَةٌ اِلٰى حِمْلِهَا
لَا يُحْمَلْ مِنْهُ شَيْءٌ وَّلَوْ كَانَ ذَا قُرْبٰى ؕ اِنَّمَا تُنْذِرُ
الَّذِيْنَ يَخْشَوْنَ رَبَّهُمْ بِالْغَيْبِ وَاَقَامُوا الصَّلٰوةَ ؕ
وَمَنْ تَزَكّٰى فَاِنَّمَا يَتَزَكّٰى لِنَفْسِهٖ ؕ وَاِلَى اللّٰهِ الْمَصِيْرُ ﴿۱۸﴾

منزل ۵

12. మఱియు రెండు సముద్రములు సరిసమానులు కావు. అందునొకటి తియ్యనిది దాహము తీర్చునది. దానిని త్రాగుట చాల సులువైనది. మఱొకటి కారమును చేదును గలది. మఱి ఒక్కొక్క దానినుండి మీరు తాజా మాంసమును తినుదురు. మఱి మీరు నగలను తీసి ధరింతురు. మఱియు అందు మీరు ఆతని అనుగ్రహమును వెతకుటకుఁగాను కృతజ్ఞతనలుపుటకుఁగాను చీల్చుకొనిపోవునట్టి ఓడలను నీవుచూచెదవు. 13. ఆతఁడు రాత్రిని పగటిలోనికి ప్రవేశింపఁజేయుచున్నాఁడు. మఱి పగటిని రాత్రిలోనికి ప్రవేశింపఁజేయుచున్నాడు. మఱియు ఆతఁడు సూర్యుని చంద్రుని పనిలో నియమించి యున్నాఁడు. ఒక్కొక్కటి ఒక నియమిత కాలము వఱకు నడుచుచుండును. ఈతడే మీ ప్రభువగు దేవుఁడు. ఆతనికే ప్రభుత్వమున్నది. మఱి ఆతనిని వదలి మీరు ఎవరిని పిలుచుచున్నారో వారికి ఖర్జూరపు విత్తనముపై నుండు పొర అంత అధికారము కూడ లేదు. 14. మీరు వారిని పిలిచినను వారు మీ పిలుపును వినరు. మఱి ఒకవేళ వారు వినినను మీరు చెప్పినది చేయఁజాలరు. మఱి మీరు చేయుచున్న పెక్కు దైవారాధనను గూర్చి తీర్పుదినమునందు వారు తిరస్కరింతురు మఱి సర్వజ్ఞుఁడు నీకు తెలుపునట్లుగ ఎవరును తెలుపఁజాలరు. 15. ఓ జనులారా! దేవునితో మీకు అక్కఱగలదు. మఱి దేవుఁడు లక్ష్యము చేయనివాఁడును సర్వస్తోత్రములకుఁ దగినవాఁడును. 16. ఆతఁడు కోరినచో మిమ్ములను నాశము చేయును. మఱి క్రొత్తసృష్టిని చేయును. 17. మఱి ఇది దేవునికి కష్టమైనది కాదు. 18. మఱియు ఒకఁడు మఱొకని (పాప) భారమును మోయఁడు. మఱి (పాప) భారము గల యొకఁడు తన భారమును ఎత్తుకొనుటకు (మఱొకని) పిలిచినను (పిలువఁబడినవాఁడు) బంధువుఁడైనను అందు కొంచెమైనను ఎత్తుకొనఁడు. ఎవరు తమప్రభువును చూడకయే, భయపడుచు నమాజులను స్థిరముగా సలుపుదురో అట్టివారినే నీవు భయపెట్టఁగలవు. మఱెవఁడు పవిత్రుఁడగునో వాఁడుఎ తన యాత్మలాభమునకుఁగాను పవిత్రుఁడగు చున్నాఁడు. మఱి తుదకు అందఱును దేవుని యొద్దకే మరలిపోవలసి యున్నది.

19. వమా-యస్తవిల్-త్మా-వల్-బసీర్. 20. వలజ్-
జులుమాతు-వలన్-నూర్. 21. వలజ్-జిల్లు వలల్-హేరూర్
22. వమా-యస్-తవిల్-అహే-యాఉ-వలల్-అమ్వాతు-
ఇన్నల్లాహ-యుస్-మిఉ-మన్-యషాఉ-వమా-అన్త-బి-
ముస్-మిఇమ్-మన్-ఫిల్-ఖుబూర్-23. ఇన్-అన్త-ఇల్లా-
నజీర్. 24. ఇన్నా-అర్-సల్నాక-బిల్-హఖ్ఖే-ఖ్ఖి-బషీరన్-
వనజీ-రా-వఇమ్-మిన్-ఉమ్మతిన్-ఇల్లా-ఖలా-ఫీహా-నజీర్.
25. వ ఇన్-యుకజ్జే-జేబూక-ఫఖద్-కజ్జే-జబల్లజీన-మిన్-
ఖబ్-లిహిమ్- జాఅత్-హుమ్-రుసులుహుమ్-బిల్-
బయ్యినాతి-వబిజ్జే-జుబురి-వబిల్-కితాబిల్-మునీర్. 26.
సుమ్మ-అఖజ్జే-తుల్-లజీన-కఫరూ-ఫకైఫ-కాన-నకీర్. 27.
అలమ్-తర-అన్నల్లాహ-అన్-జెల-మినస్-సమాఇ-
మాఅన్-ఫ-అఖ్రజ్నా-బిహీ-సమ-రాతిమ్-ముఖ్-తలి-
ఫన్-అల్-వానుహా-వ-మినల్-జిబాలి-జుదదుమ్-బీజున్-
వ-హుమ్రుమ్-ముఖ్-తలి-ఫున్-అల్-వానుహా-వ-
గరాబీబు-సూదున్-. 28. వ-మినన్-నాసి-వద్-దవాబ్బి-
వల్-అన్ఆమి-ముఖ్-తలిఫున్-అల్-వానుహూ-కజాలిక-
ఇన్నమా-యఖ్-షల్లాహ-మిన్-ఇబా-దిహిల్-ఉల-మాఉ-
ఇన్నల్లాహ-అజీజున్-గఫూర్. 29. ఇన్నల్లజీన-యత్లూన-
కితాబల్లాహి-వఅఖాముస్-సలాత-వఅన్-ఫఖూ-మిమ్మా-
రజఖ్నాహుమ్-సిర్రన్-వ-అలా-నియతన్-యర్జూన-
తిజా-రతల్-లన్-తబూర్.

فاطر ٣٥ ٤٣٨ ومن يقنت ٢٢

وَمَا يَسْتَوِي الْأَعْمٰى وَالْبَصِيْرُ ﴿١٩﴾ وَلَا الظُّلُمٰتُ وَلَا النُّوْرُ ﴿٢٠﴾
وَلَا الظِّلُّ وَلَا الْحَرُوْرُ ﴿٢١﴾ وَمَا يَسْتَوِي الْأَحْيَآءُ وَلَا الْأَمْوَاتُ
إِنَّ اللّٰهَ يُسْمِعُ مَنْ يَّشَآءُ ۚ وَمَآ أَنْتَ بِمُسْمِعٍ مَّنْ فِي
الْقُبُوْرِ ﴿٢٢﴾ إِنْ أَنْتَ إِلَّا نَذِيْرٌ ﴿٢٣﴾ إِنَّآ أَرْسَلْنٰكَ بِالْحَقِّ
بَشِيْرًا وَّنَذِيْرًا ۚ وَإِنْ مِّنْ أُمَّةٍ إِلَّا خَلَا فِيْهَا نَذِيْرٌ ﴿٢٤﴾
وَإِنْ يُّكَذِّبُوْكَ فَقَدْ كَذَّبَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۚ جَآءَتْهُمْ
رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ وَبِالزُّبُرِ وَبِالْكِتٰبِ الْمُنِيْرِ ﴿٢٥﴾ ثُمَّ
أَخَذْتُ الَّذِيْنَ كَفَرُوْا فَكَيْفَ كَانَ نَكِيْرِ ﴿٢٦﴾ أَلَمْ تَرَ أَنَّ
اللّٰهَ أَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً ۚ فَأَخْرَجْنَا بِهٖ ثَمَرٰتٍ مُّخْتَلِفًا
أَلْوَانُهَا ۚ وَمِنَ الْجِبَالِ جُدَدٌ ۢ بِيْضٌ وَّحُمْرٌ مُّخْتَلِفٌ
أَلْوَانُهَا وَغَرَابِيْبُ سُوْدٌ ﴿٢٧﴾ وَمِنَ النَّاسِ وَالدَّوَآبِّ
وَالْأَنْعَامِ مُخْتَلِفٌ أَلْوَانُهٗ كَذٰلِكَ ۗ إِنَّمَا يَخْشَى اللّٰهَ
مِنْ عِبَادِهِ الْعُلَمٰٓؤُا ۗ إِنَّ اللّٰهَ عَزِيْزٌ غَفُوْرٌ ﴿٢٨﴾ إِنَّ الَّذِيْنَ
يَتْلُوْنَ كِتٰبَ اللّٰهِ وَأَقَامُوا الصَّلٰوةَ وَأَنْفَقُوْا مِمَّا
رَزَقْنٰهُمْ سِرًّا وَّعَلَانِيَةً يَّرْجُوْنَ تِجَارَةً لَّنْ تَبُوْرَ ﴿٢٩﴾

منزل ٥

19. మఱి గ్రుడ్డివాఁడును కన్నులుగలవాఁడును. సరిసమానులు కారు. 20. మఱి అంధకారమును వెలుతురును
సరిసమానములు కావు. 21. మఱి నీడయును ఎండయును సరిసమానములు కావు. 22. మఱియు బ్రతికియున్న
వారును చచ్చినవారును సరిసమానులుకారు. దేవుఁడు తాను కోరినవారిని వినిపించును. మఱి గోరీలలోనుండు
వారిని నీవు వినిపింపఁజాలవు. 23. నీవు భయపెట్టువాఁడవు మాత్రము. 24. మేమే నీకు సత్యమతము నొసంగి
సంతోషవార్త నిచ్చు వానిగను భయపెట్టు వానిగను జేసి నిన్ను పంపియున్నారము. మఱి ప్రతిసంఘము (జాతి)
లోను ఒక భయపెట్టువాఁడు గడచియున్నాఁడు. 25. మఱి వీరు నిన్ను తిరస్కరించినచో వీరికి పూర్వము గడచిన
వారును(తమ ప్రవక్తలను) తిరస్కరించియున్నారు. వారి యొద్దకు ప్రవక్తల్చ స్పష్టమైన సూచనలును చిన్న పుస్తకములును
ప్రకాశమానమైన గ్రంథములును తీసికొని వచ్చియుండిరి. 26. మరల నేను తిరస్కరించిన వారిని పట్టితిని. కావున
నా శిక్ష ఎట్లుండెనో (చూడుఁడు). 27. ఆకాశమునుండి దేవుఁడు నీళ్లను దింపినది నీవు చూడలేదా! మరల మేము ఆ
నీళ్లచే పలు విధములైన రంగులు గల ఫలములను తీసితిమి. మఱి పర్వతములలో తెల్లని ఎఱ్ఱని దోవలు గలవు.
వాని రంగులు పలువిధములైనవి. మరియు (కొన్ని) చాల నల్లనివి గలవు. 28. ఇటులే మనుష్యులలోను
జంతువులలోను పశువులలోను పలువిధములైన రంగులు గలవి గలవు. దేవునికి భయపడునట్టి వారలు అతని
దాసులలో జ్ఞానము గలవారలే. నిశ్చయముగా దేవుఁడు సర్వశక్తుఁడును క్షమించువాఁడును. 29. దేవుని గ్రంథమును
పఠించుచు నమాజును స్థిరముగా సలుపుచు మేము వారికి నొసంగియున్న దానినుండి రహస్యముగాను
బహిరంగముగాను ఖర్చుచేయువారలు నష్టముగలుగని వ్యాపారమును ఆశించుచున్నారు.

30. లి-యువఫ్-ఫియహుమ్-ఉజూరహుమ్-వ-యజీ-
దహుమ్-మిన్-ఫజ్-లిహీ-ఇన్నహూ-గఫూరున్-షకూర్ 31.
వల్లజీ-ఔహైనా-ఇలైక-మినల్-కితాబి-హువల్-హఖ్-ఖు-
ముసేద్ధిఖల్-లిమా-బైన-యదైహి-ఇన్నల్లాహ-బి-
ఇబాదిహీ-ల-ఖబీరుమ్-బసీర్. 32. సుమ్మ-ఔరస్-నల్-
కితా-బల్లజీ-నస్-తెఫైనా-మిన్ఇబాదినా-ఫమిన్హుమ్-
జాలిముల్-లినఫ్సిహీ-వమిన్-హుమ్-ముఖ్-తసేదున్-
వమిన్హుమ్-సాబిఖుమ్-బిల్-ఖైరాతి-బి-ఇజ్-నిల్లాహి-
జాలిక-హువల్-ఫజ్లుల్-కబీర్. 33. జన్నాతు-తేద్నిన్-
యద్-ఖులూనహా-యు-హేల్లౌన-ఫీహా-మిన్-అసావిర-
మిన్-జహబిన్-వలూలు-అన్-వ-లిబా-సుహుమ్-ఫీహా-
హరీర్. 34. వ-ఖాలుల్-హేమ్దు-లిల్లాహిల్-లజీ-
అజ్హబ-తేన్నల్-హేజన-ఇన్న-రబ్బనా-ల-గఫూరున్-
షకూర్. 35. అల్లజీ-అహల్లనా-దారల్-ముఖామతి-మిన్-
ఫజ్-లిహీ-లా-యమస్సునా-ఫీహా-నసేబున్-వలా-
యమస్సునా-ఫీహా-లుగూబ్. 36. వల్లజీన-కఫరూ-
లహుమ్-నారు-జహన్నమ-లా-యుఖ్-జా-తలైహిమ్-ఫ-
యమూతూ-వలా-యుఖఫ్-ఫఫు-తేన్హుమ్-మిన్-
తేజాబిహా-కజాలిక-నజ్జీ కుల్ల-కఫూర్. 37. వహుమ్-
యస్-తేరిఖూన-ఫీహా-రబ్బనా-అఖ్-రిజ్-నా-నతే-మల్-
సాలి-హేన్-గైరల్లజీ-కున్నా-నతే-మలు-అవ-లమ్-
నుతేమ్మిర్కుమ్-మా-యత-జక్కరు-ఫీహి-మన్-తజెక్కర-
వజాఅకుమున్-నజీరు-ఫజూఖూ-ఫమా-లిజ్-జాలిమీన-
మిన్-నసీర్.

وَمَن يَّقْنُتْ ٢٢ ٤٣٩ فاطر ٣٥

لِيُوَفِّيَهُمْ أُجُوْرَهُمْ وَيَزِيْدَهُمْ مِّنْ فَضْلِهٖ ۭ اِنَّهٗ غَفُوْرٌ
شَكُوْرٌ ﴿٣٠﴾ وَالَّذِيْٓ اَوْحَيْنَآ اِلَيْكَ مِنَ الْكِتٰبِ هُوَ الْحَقُّ مُصَدِّقًا
لِّمَا بَيْنَ يَدَيْهِ ۭ اِنَّ اللّٰهَ بِعِبَادِهٖ لَخَبِيْرٌۢ بَصِيْرٌ ﴿٣١﴾ ثُمَّ اَوْرَثْنَا
الْكِتٰبَ الَّذِيْنَ اصْطَفَيْنَا مِنْ عِبَادِنَا ۚ فَمِنْهُمْ ظَالِمٌ لِّنَفْسِهٖ ۚ
وَمِنْهُمْ مُّقْتَصِدٌ ۚ وَمِنْهُمْ سَابِقٌۢ بِالْخَيْرٰتِ بِاِذْنِ اللّٰهِ ۭ ذٰلِكَ
هُوَ الْفَضْلُ الْكَبِيْرُ ﴿٣٢﴾ جَنّٰتُ عَدْنٍ يَّدْخُلُوْنَهَا يُحَلَّوْنَ
فِيْهَا مِنْ اَسَاوِرَ مِنْ ذَهَبٍ وَّلُؤْلُؤًا ۚ وَلِبَاسُهُمْ فِيْهَا حَرِيْرٌ ﴿٣٣﴾
وَقَالُوا الْحَمْدُ لِلّٰهِ الَّذِيْٓ اَذْهَبَ عَنَّا الْحَزَنَ ۭ اِنَّ رَبَّنَا
لَغَفُوْرٌ شَكُوْرُ ﴿٣٤﴾ الَّذِيْٓ اَحَلَّنَا دَارَ الْمُقَامَةِ مِنْ فَضْلِهٖ ۚ
لَا يَمَسُّنَا فِيْهَا نَصَبٌ وَّلَا يَمَسُّنَا فِيْهَا لُغُوْبٌ ﴿٣٥﴾ وَالَّذِيْنَ كَفَرُوْا
لَهُمْ نَارُ جَهَنَّمَ ۚ لَا يُقْضٰى عَلَيْهِمْ فَيَمُوْتُوْا وَلَا يُخَفَّفُ
عَنْهُمْ مِّنْ عَذَابِهَا ۭ كَذٰلِكَ نَجْزِيْ كُلَّ كَفُوْرٍ ﴿٣٦﴾ وَهُمْ
يَصْطَرِخُوْنَ فِيْهَا ۚ رَبَّنَآ اَخْرِجْنَا نَعْمَلْ صَالِحًا غَيْرَ
الَّذِيْ كُنَّا نَعْمَلُ ۭ اَوَلَمْ نُعَمِّرْكُمْ مَّا يَتَذَكَّرُ فِيْهِ مَنْ
تَذَكَّرَ وَجَاۗءَكُمُ النَّذِيْرُ ۭ فَذُوْقُوْا فَمَا لِلظّٰلِمِيْنَ مِنْ نَّصِيْرٍ ﴿٣٧﴾

منزل ٥

30. ఇది దేవుఁడు వారికి వారి ప్రతిఫలమును సంపూర్ణముగా నొసంగుటకును తను అనుగ్రహముచే వారికి
మఱి హెచ్చుగా నొసంగుటకుగాను. నిశ్చయముగా అతఁడు క్షమించువాఁడును, యోగ్యతతెలిసిన వాఁడును 31.
మఱియు మేము నీకొసంగిన గ్రంథము సత్యమైనది. దాని పూర్వపు గ్రంథములను సత్యపఱచునది. నిశ్చయముగా
దేవుఁడు తన దాసుల విషయము నెఱుంగువాఁడును చూచువాఁడును. 32. మరల మేము మా దాసులలో
నెన్నుకొన్నవారికి ఈ గ్రంథమును అందఁజేసితిమి. ఆ పిదప అందు కొందఱు తమ యాత్మలపై నన్యాయము
చేయువారలు కలరు. మఱిఅందు కొందఱు మధ్యమములుగానున్నారు. మఱిఅందుకొందఱు దేవుని సెలవుచే
పుణ్యకార్యములలో మించిపోవువారునుకలరు. ఇదియే గొప్ప అనుగ్రహము. 33. శాశ్వతమైన స్వర్గవనములు గలవు.
అందువారు ప్రవేశింతురు. అందువారు బంగారు కంకణములు ముత్యముల నగలు ధరింతురు. అందువారికి
పట్టువస్త్రములు ఉండును. 34. మఱియు "మా నుండి దుఃఖమును తొలఁగించినట్టి దేవునికి కృతజ్ఞతలు. నిశ్చయముగా
మా ప్రభువు క్షమించువాఁడును యోగ్యత తెలిసినవాఁడును. 35. అతఁడే తన అనుగ్రహముచే శాశ్వతముగా నుండు
గృహములో మమ్ముదింపెను. అందు మాకేలాటికష్టము రాదు. మఱి మాకేలాటి అలసట తగలదు అని"
వారుపలుకుదురు. 36. మఱి తిరస్కరించిన వారికి నరకాగ్ని యున్నది. మఱివారు చచ్చిపోవుటకు వారికి చావు
విధింపఁబడదు. మఱి దాని బాధ వారినుండి తగ్గింపఁబడదు. ఇటులే ప్రతి కృతఘ్నునకు శిక్షవిధించుచున్నారము.
37. మఱియు వారు అందుపడి "ఓ మా ప్రభువా! మమ్ము బయటికిఁదీయుము. ముందు చేయుచున్న కర్మలుకాక
మంచి కార్యములు చేయుదుము" అని మొఱలు పెట్టుకొందురు. మీలో నెవరు గ్రహింపవలెనన్న గ్రహింపదగినంత
వయస్సు మేము మీకు నొసంగి యుండలేదా! మఱి మీ యొద్దకు భయపెట్టువాఁడును వచ్చియుండెను. ఇఁక
మీరు రుచి చూడుఁడు. మఱి పాపాత్ములకు తోడుపడు వాఁడెవఁడును లేఁడు (అని వారితో చెప్పఁబడును).

38. ఇన్నల్లాహ-తేలిము-గైబిస్-సమావాతి-వల్-అర్జి-
ఇన్నహూ-తేలీముమ్-బి-జాతిస్-సుదూర్. 39. హువల్లజీ-
జతే-లకుమ్-ఖలాఇఫ-ఫిల్-అర్జి-ఫమన్-కఫ-ర-ఫ-
తెలైహి-కుఫ్-రుహూ-వలా-యజీ-దుల్-కాఫిరీన-కుఫ్-
రుహుమ్-ఇన్ద-రబ్బిహిమ్-ఇల్లా-మఖ్-తన్-వలా-
యజీదుల్-కాఫిరీన-కుఫ్-రుహుమ్ఇల్లా-ఖసారా. 40.
ఖుల్-అర-ఐతుమ్-షురకా-అకుముల్-లజీన-తద్-ఊన-
మిన్-దూనిల్లా-హి-అరూనీ-మాజా-ఖలఖూ-మినల్-
అర్జి-అమ్-లహుమ్-షిర్-కున్-ఫిస్-సమావాతి-అమ్-
ఆతైనాహుమ్-కితాబన్-ఫహుమ్-తేలా-బయ్యి-నతిమ్-
మిన్హు-బల్-ఇన్-యఇదుజ్--జాలిమూన-బత్-
జుహుమ్-బత్-జన్-ఇల్లా-గురూరా. 41. ఇన్నల్లాహ-
యుమ్-సికుస్-సమా-వాతి-వల్-అర్జ-అన్-తజూలా.
వల-ఇన్-జాలతా-ఇన్-అమ్-సకహుమా-మిన్-అహే-దిమ్-
మింబత్-దిహీ-ఇన్నహూ-కాన-హేలీమన్-గఫూరా. 42. వ-
అఖ్-సమూ-బిల్లాహి-జహ్ద-ఐమా-నిహిమ్-ల ఇన్-జాఅ-
హుమ్-నజీరుల్-ల-యకూనున్న-అహ్దా-మిన్-ఇహ్-
దల్-ఉమమి-ఫలమ్మా-జాఅహుమ్-నజీరుమ్-మా-
జాదహుమ్-ఇల్లా-నుఫూరా. 43. ఇస్-తిక్-బారన్-ఫిల్-
అర్జి-వ-మక్-రస్-సయ్యిఇ-వలా-యహీ-ఖుల్-
మక్రుస్-సయ్యిఉ-ఇల్లా-బి-అహ్లిహీ-ఫహల్-యన్-
జురూన-ఇల్లా-సున్నతల్-అవ్వలీన-ఫలన్-తజిద-లి-
సున్నతిల్లాహి-తబ్-దీలా-వలన్-తజిద-లి-సున్న-తిల్లాహి-
తహ్వీలా.

فاطر ٣٥ ٤٤٠ ومن يقنت ٢٢

إِنَّ اللّٰهَ عٰلِمُ غَيْبِ السَّمٰوٰتِ وَالْأَرْضِ ۚ إِنَّهُ عَلِيمٌ بِذَاتِ
الصُّدُورِ ﴿٣٨﴾ هُوَ الَّذِي جَعَلَكُمْ خَلٰٓئِفَ فِي الْأَرْضِ ۚ فَمَنْ كَفَرَ
فَعَلَيْهِ كُفْرُهُ ۖ وَلَا يَزِيدُ الْكٰفِرِينَ كُفْرُهُمْ عِنْدَ رَبِّهِمْ إِلَّا
مَقْتًا ۖ وَلَا يَزِيدُ الْكٰفِرِينَ كُفْرُهُمْ إِلَّا خَسَارًا ﴿٣٩﴾ قُلْ أَرَءَيْتُمْ
شُرَكَآءَكُمُ الَّذِينَ تَدْعُونَ مِنْ دُونِ اللّٰهِ أَرُونِي مَاذَا خَلَقُوا
مِنَ الْأَرْضِ أَمْ لَهُمْ شِرْكٌ فِي السَّمٰوٰتِ ۚ أَمْ ءَاتَيْنٰهُمْ كِتٰبًا
فَهُمْ عَلٰى بَيِّنَتٍ مِّنْهُ ۚ بَلْ إِنْ يَعِدُ الظّٰلِمُونَ بَعْضُهُمْ
بَعْضًا إِلَّا غُرُورًا ﴿٤٠﴾ إِنَّ اللّٰهَ يُمْسِكُ السَّمٰوٰتِ وَالْأَرْضَ
أَنْ تَزُولَا ۚ وَلَئِنْ زَالَتَآ إِنْ أَمْسَكَهُمَا مِنْ أَحَدٍ مِّنْ
بَعْدِهِ ۚ إِنَّهُ كَانَ حَلِيمًا غَفُورًا ﴿٤١﴾ وَأَقْسَمُوا بِاللّٰهِ جَهْدَ
أَيْمٰنِهِمْ لَئِنْ جَآءَهُمْ نَذِيرٌ لَّيَكُونُنَّ أَهْدٰى مِنْ إِحْدَى
الْأُمَمِ ۖ فَلَمَّا جَآءَهُمْ نَذِيرٌ مَّا زَادَهُمْ إِلَّا نُفُورًا ﴿٤٢﴾ اسْتِكْبَارًا
فِي الْأَرْضِ وَمَكْرَ السَّيِّئِ ۚ وَلَا يَحِيقُ الْمَكْرُ السَّيِّئُ إِلَّا
بِأَهْلِهِ ۚ فَهَلْ يَنْظُرُونَ إِلَّا سُنَّتَ الْأَوَّلِينَ ۚ فَلَنْ تَجِدَ
لِسُنَّتِ اللّٰهِ تَبْدِيلًا ۚ وَلَنْ تَجِدَ لِسُنَّتِ اللّٰهِ تَحْوِيلًا ﴿٤٣﴾

منزل ٥

38. నిశ్చయముగా దేవుఁడే భూమ్యాకాశములలోని రహస్యముల నెఱుంగువాడు. నిశ్చయముగా అతఁడే
హృదయములలోని విషయములను బాగుగ నెఱుంగువాఁడు. 39. అతఁడే మిమ్ము భూమిలో ప్రతినిధులుగఁజేసినది.
కావున ఎవఁడు తిరస్కరించునో వాని తిరస్కారము వాని పైననే పడును. మఱి అవిశ్వాసుల తిరస్కారము వలన వారి
ప్రభువు నొద్ద అనిష్టమే (కోపమే) హెచ్చుగా నగును. మఱి అవిశ్వాసులకు వారి తిరస్కారము వలన నష్టమే
హెచ్చుగానగును. 40. మీరు దేవుని వదలి ఏ చిల్లరదైవములను మీరు ఆరాధించుచున్నారో వారి విషయము కొంచెము
దెలుపుఁడు. వారు భూమిలో నేమి సృష్టించిరో నాకు చూపింపుఁడు. లేదా ఆకాశములలో వారికేమైన భాగమున్నదా!
లేక మేము వారికి నేదైన గ్రంథమునొసంగి యున్నారమా! కావున వారు అందలి ప్రమాణముపై నున్నారా! అట్లు
కాదు. కాని పాపాత్ములు ఒకరికొకరు మోసపుమాటలగూర్చి వాగ్దానము చేయుచున్నారు అని ఓ ప్రవక్త! పలుకుము.
41. నిశ్చయముగా దేవుఁడు భూమ్యాకాశములు తమ స్థితి వీడిపోకుండ వానిని నిలిపియున్నాఁడు. మఱి అవి తమ
స్థానములను వీడిపోయినచో దేవుఁడు దప్ప నెవఁడును వానిని నిలుపువాఁడులేఁడు. అతఁడు సహనముగలవాఁడును
క్షమించువాఁడును. 42. మరియు అవిశ్వాసులు, తమ యొద్దకు నెవఁడైన భయపెట్టువాఁడు వచ్చినచో తప్పక
ప్రతిజాతివారికంటెను నెక్కువగా సన్మార్గమును అనుసరింతుము అని చాల గట్టి ప్రమాణములు చేయుచుండిరి.
మరల వారి యొద్దకు నొక ప్రవక్త రాఁగా తాము లోకములో పెద్దలమని గర్వించుటవలన వారి తిరస్కారభావమును.
43. వారి చెడ్డ కుట్ర ప్రయత్నములును హెచ్చసాగెను. మరి చెడ్డ కుట్ర యత్నముల కీడు ఆ కుట్రగాండ్రలపైననే
పడును.కావున పూర్వులకు లభించిన విధానము వీరికిఁగూడ రావలెను అని వేచియున్నారా! మఱి నీవు దేవుని
విధానమును మార్పుపొందునదిగా చూడలేవు. మఱి దేవుని విధానము తొలఁగునదిగా నీవు చూడఁజాలవు.

44. అవ-లమ్-యసీరూ-ఫిల్-అర్జి-ఫ-యన్-జురూ-కై ఫ-కాన-తేఖే-బతుల్-లజీన-మిన్-ఖబ్-లిహిమ్-వకానూ-అషద్ద-మిన్-హుమ్-ఖువ్వతన్-వమా-కానల్లాహు-లి-యుత్-జిజెహూ-మిన్-షైఇన్-ఫిస్-సమావాతి-వలా-ఫిల్-అర్జి-ఇన్నహూ-కాన-తేలీమన్-ఖేదీరా. 45. వలౌ-యుఆ-ఖేజుల్లా-హున్నాస-బిమా-కసబూ-మా-తరక-తలా-జహ్-రిహా-మిన్-దాబ్బతిన్-వలా-కిన్-యు-అఖ్-ఖిరుహుమ్-. ఇలా-అజలిమ్-ముసమ్మన్-ఫ ఇజా-జాఅ-అజ-లుహుమ్-ఫ-ఇన్నల్లాహ-కాన-బి-ఇబాదిహీ-బసీరా.

సూరతుల్ యాసీన్, మక్కీ, రుకూ-5, ఆయతె،83,

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం.

1. యాసీన్. 2. వల్-ఖుర్-ఆనిల్-హేకీమ్. 3. ఇన్నక-లమినల్-ముర్-సలీన్. 4. తలాసేరా-తేమ్-ముస్-తఖీమ్ 5, తన్జీలల్-తజీజిర్రహీమ్. 6. లితున్-జీర-ఖౌమమ్-మా-ఉన్-జీర-అబా-ఉహుమ్-ఫహుమ్-గాఫిలూన్. 7. లఖేద్-హఖ్-ఖల్-ఖౌలు-తలా-అక్సరిహిమ్-ఫహుమ్-లా-యూమినూన్ 8. ఇన్నా-జతే-ల్నా-ఫీ-అతే-నాఖిహిమ్-అగ్లా-లన్-ఫ హియ-ఇలల్-అజ్ఖాని-ఫ హుమ్-ముఖ్మహూన్. 9. వ-జతేల్నా-మింబైని-ఐదీహిమ్-సద్దన్-వ-మిన్ ఖల్-ఫిహిమ్-సద్దన్-ఫ-అగ్-షైనాహుమ్-ఫహుమ్-లా-యుబ్-సిరూన్.

وَمَن يَّقْنُتْ ٢٢ ٤٤١ يٰس ٣٦

اَوَلَمْ يَسِيْرُوْا فِى الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ
الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ وَكَانُوْٓا اَشَدَّ مِنْهُمْ قُوَّةً ؕ وَمَا
كَانَ اللّٰهُ لِيُعْجِزَهٗ مِنْ شَيْءٍ فِى السَّمٰوٰتِ وَلَا فِى الْاَرْضِ ؕ
اِنَّهٗ كَانَ عَلِيْمًا قَدِيْرًا ﴿٤٤﴾ وَلَوْ يُؤَاخِذُ اللّٰهُ النَّاسَ بِمَا
كَسَبُوْا مَا تَرَكَ عَلٰى ظَهْرِهَا مِنْ دَآبَّةٍ وَّلٰكِنْ
يُّؤَخِّرُهُمْ اِلٰٓى اَجَلٍ مُّسَمًّى ۚ فَاِذَا جَآءَ اَجَلُهُمْ فَاِنَّ
اللّٰهَ كَانَ بِعِبَادِهٖ بَصِيْرًا ﴿٤٥﴾
سُوْرَةُ يٰسٓ
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
يٰسٓ ﴿١﴾ وَالْقُرْاٰنِ الْحَكِيْمِ ﴿٢﴾ اِنَّكَ لَمِنَ الْمُرْسَلِيْنَ ﴿٣﴾ عَلٰى صِرَاطٍ
مُّسْتَقِيْمٍ ﴿٤﴾ تَنْزِيْلَ الْعَزِيْزِ الرَّحِيْمِ ﴿٥﴾ لِتُنْذِرَ قَوْمًا مَّآ اُنْذِرَ
اٰبَآؤُهُمْ فَهُمْ غٰفِلُوْنَ ﴿٦﴾ لَقَدْ حَقَّ الْقَوْلُ عَلٰٓى اَكْثَرِهِمْ فَهُمْ
لَا يُؤْمِنُوْنَ ﴿٧﴾ اِنَّا جَعَلْنَا فِىْٓ اَعْنَاقِهِمْ اَغْلٰلًا فَهِىَ اِلَى
الْاَذْقَانِ فَهُمْ مُّقْمَحُوْنَ ﴿٨﴾ وَجَعَلْنَا مِنْۢ بَيْنِ اَيْدِيْهِمْ
سَدًّا وَّمِنْ خَلْفِهِمْ سَدًّا فَاَغْشَيْنٰهُمْ فَهُمْ لَا يُبْصِرُوْنَ ﴿٩﴾

منزل ٥

44. ఏమివారు సంచారముచేసి వారి పూర్వీకుల గతి యేమాయెనో వారు చూడలేదా మఱి వారు వీరికంటె బలములో చాల ఎక్కువగా నుండిరి. మఱియు దేవు(డు ఆకాశములోను భూమిలోనుండు ఎద్దానివలననుకూడ లొంగునట్టివా(డు కా(డు. నిశ్చయముగా అత(డు సర్వజ్ఞు(డును, సర్వశక్తు(డును. 45. మఱియు దేవు(డు జనులు చేయు కర్మలకు(గాను వారిని (శిక్షలో) పట్టవలెనన్న ఒక్క ప్రాణినైనను భూమిపై వదలి యుండ(డు. కాని వారిని ఒక నియమిత కాలమువఱకు వదలిపెట్టుచున్నా(డు. మరల వారి నియమిత కాలము వచ్చినపుడు దేవు(డు తన దాసులను చూచుకొనును.

సూరయె యాసీన్ 36 మక్కీ 83 వాక్యములు

అమిత దయగలవాడును ప్రేమించు వాడునగు అల్లాః పేర.

1. యాసీన్. (దీనివాస్తవమైన అర్థము దేవునికేదెలియును. ఓ మానవుడా! అని కొందఱు అర్థము చేసియున్నారు. 2. స్థిరమైన ఖురాను సాక్షి! 3. (ఓ ముహమ్మదు) నీవు నిశ్చయముగా పంప(బడిన ప్రవక్తలలోని యాత(డవు. 4. సన్మార్గమందున్న యాత(డవు. 5. ఈ ఖురానును సర్వశక్తు(డును దయాళువును అగుదేవు(డు పంపినది. 6. ఏ జాతివారి తాతముత్తాతలకు భయబోధ నియ్య(బడలేదో అట్టివారిని నీవు భయపెట్టుటకు(గాను నీవు ప్రవక్తగా పంప(బడితివి. మఱి వారు తెలియనివారలుగా నున్నారు. 7. వారిలో పెక్కుమంది విషయము మాట స్థిరమైయున్నది. కావున వారు విశ్వసింపరు. 8. మేము వారి మెడలలోపట్టాలను వేసియున్నారము. మఱిఅవిచుబుకములవఱ కున్నవి.కా(బట్టి వారి తలలు నిక్కియున్నవి. 9. మఱియు మేము వారి ముందు నొక అడ్డును మఱి వారివెనుక ఒక అడ్డును నిర్మించియున్నాము. మఱి వారిని అరికట్టియున్నాము. కావున వారు ఏమియు చూడలేరు.

وَسَوَآءٌ عَلَيۡهِمۡ ءَاَنۡذَرۡتَهُمۡ اَمۡ لَمۡ تُنۡذِرۡهُمۡ لَا يُؤۡمِنُوۡنَ ﴿١٠﴾
اِنَّمَا تُنۡذِرُ مَنِ اتَّبَعَ الذِّكۡرَ وَخَشِىَ الرَّحۡمٰنَ بِالۡغَيۡبِ ۚ
فَبَشِّرۡهُ بِمَغۡفِرَةٍ وَّاَجۡرٍ كَرِيۡمٍ ﴿١١﴾ اِنَّا نَحۡنُ نُحۡىِ الۡمَوۡتٰى
وَنَكۡتُبُ مَا قَدَّمُوۡا وَاٰثَارَهُمۡ ؕ وَكُلَّ شَىۡءٍ اَحۡصَيۡنٰهُ فِىۡۤ
اِمَامٍ مُّبِيۡنٍ ﴿١٢﴾ وَاضۡرِبۡ لَهُمۡ مَّثَلًا اَصۡحٰبَ الۡقَرۡيَةِ ۘ اِذۡ
جَآءَهَا الۡمُرۡسَلُوۡنَ ﴿١٣﴾ ۚ اِذۡ اَرۡسَلۡنَاۤ اِلَيۡهِمُ اثۡنَيۡنِ فَكَذَّبُوۡهُمَا
فَعَزَّزۡنَا بِثَالِثٍ فَقَالُوۡۤا اِنَّاۤ اِلَيۡكُمۡ مُّرۡسَلُوۡنَ ﴿١٤﴾ قَالُوۡا
مَاۤ اَنۡتُمۡ اِلَّا بَشَرٌ مِّثۡلُنَا ۙ وَمَاۤ اَنۡزَلَ الرَّحۡمٰنُ مِنۡ شَىۡءٍ ۙ
اِنۡ اَنۡتُمۡ اِلَّا تَكۡذِبُوۡنَ ﴿١٥﴾ قَالُوۡا رَبُّنَا يَعۡلَمُ اِنَّاۤ اِلَيۡكُمۡ
لَمُرۡسَلُوۡنَ ﴿١٦﴾ وَمَا عَلَيۡنَاۤ اِلَّا الۡبَلٰغُ الۡمُبِيۡنُ ﴿١٧﴾ قَالُوۡۤا
اِنَّا تَطَيَّرۡنَا بِكُمۡ ۚ لَئِنۡ لَّمۡ تَنۡتَهُوۡا لَنَرۡجُمَنَّكُمۡ وَلَيَمَسَّنَّكُمۡ
مِّنَّا عَذَابٌ اَلِيۡمٌ ﴿١٨﴾ قَالُوۡا طَآئِرُكُمۡ مَّعَكُمۡ ؕ اَئِنۡ
ذُكِّرۡتُمۡ ؕ بَلۡ اَنۡتُمۡ قَوۡمٌ مُّسۡرِفُوۡنَ ﴿١٩﴾ وَجَآءَ مِنۡ اَقۡصَا
الۡمَدِيۡنَةِ رَجُلٌ يَّسۡعٰى قَالَ يٰقَوۡمِ اتَّبِعُوا الۡمُرۡسَلِيۡنَ ﴿٢٠﴾ ۙ
اتَّبِعُوۡا مَنۡ لَّا يَسۡـَٔلُكُمۡ اَجۡرًا وَّهُمۡ مُّهۡتَدُوۡنَ ﴿٢١﴾



10. వసవా-ఉన్-అలైహిమ్-అ-అన్-జేర్‌త-హుమ్-అమ్-
లమ్-తున్-జేర్-హుమ్-లా-యూమినూన్. 11. ఇన్నమా
తున్-జేరు-మనిత్-తబ-అజ్-జేక్‌ర-వ-ఖషియర్-
రహ్‌మాన-బిల్-గైబి-ఫబష్-షిర్-హు-బి-మగ్-ఫిరతిన్-వ-
అజ్‌రిన్- కరీమ్. 12. ఇన్నా-నహ్‌ను-నుహ్‌యిల్-మౌతా-
వ-నక్-తుబు మా-ఖద్దమూ-వ-ఆసారహుమ్-వ-కుల్ల-షై-
ఇన్-అహ్-సైనాహు-ఫీ-ఇమామిమ్-ముబీన్. 13. వజ్-
రిబ్-లహుమ్-మసలన్-అస్‌హాబల్-ఖర్యతి-ఇజ్-జాఅ-
హల్-ముర్-సలూన్ . 14. ఇజ్-అర్-సల్నా-ఇలై-హిముస్-
నైని-ఫ-కజ్-జబూహుమా-ఫఅజ్-జజ్నా-బి-సాలిసిన్-ఫ-
ఖాలూ-ఇన్నా-ఇలైకుమ్-ముర్--సలూన్. 15. ఖాలూ-మా-
అన్-తుమ్-ఇల్లా-బషరుమ్-మిస్‌లునా-వమా-అన్-జేలర్-
రహ్‌మాను-మిన్-షై-ఇన్-ఇన్-అన్‌తుమ్-ఇల్లా-తక్-
జిబూన్. 16. ఖాలూ-రబ్బునా-యఅ్-లము-ఇన్నా-
ఇలైకుమ్-ల-ముర్-సలూన్. 17. వమా-అలైనా-ఇల్-లల్-
బలా-గుల్-ముబీన్. 18.ఖాలూ-ఇన్నా-త-తయ్యర్‌నా-
బికుమ్-ల ఇల్-లమ్-తన్-తహూ-లనర్-జు-మన్నకుమ్-
వ-ల-యమస్-సన్నకుమ్-మిన్నా-అజాబున్-అలీమ్. 19.
ఖాలూ-తాఇ-రుకుమ్-మఅ-కుమ్-అఇన్-జుక్కిర్‌తుమ్-
బల్-అన్‌తుమ్-ఖౌముమ్-ముస్-రిఫూన్. 20. వజాఅ-
మిన్-అఖ్-సేల్-మదీనతి-రజు-లున్-యస్-ఆ-ఖాల-
యాఖౌమిత్-తబి-ఉల్-ముర్-సలీన్. 21. ఇత్-తబిఊ-
మల్-లాయస్-అలుకుమ్-అజ్-రన్-వహుమ్-ముహ్-
తదూన్.

10. మఱి నీవు వారిని భయపెట్టినను భయపెట్టకపోయినను వారియందు సమానమే. వారు విశ్వసింపరు. 11. ఎవఁడు బోధను అనుసరించుచు దేవుని చూడకయే యాతనికి భయపడునో అట్టి వానిని నీవు భయపెట్టఁగలవు.కావున క్షమాపణయు మంచి ఫలితమును గలదని వానికి సంతోషవార్తనిమ్ము. 12. నిశ్చయముగా మేముమృతులను సజీవులుగాఁజేయుదుము. మఱి వారు ముందుగాఁజేసి పంపినదియును వెనుక విడిచినదానిని వ్రాయుచుందుము. మఱి మేము ప్రతి వస్తువును స్పష్టమైన గ్రంథములో నుంచియున్నాము. 13. మఱియు ఒక పురము వారి యొద్దకు దానియందు ప్రవక్తలు వచ్చినపుడు వారికి సంభవించిన విషయమును అవిశ్వాసులకుఁ దెలుపుము. 14. అపుడు వారియొద్దకు ఇద్దఱిని పంపఁగా వారు ఆ యిద్దఱిని తిరస్కరించిరి. ఆ పిదప ఆ యిద్దఱిని మూఁడవవానిచే బలపఱచితిమి. అపుడు (ఆ పురము) వారితో మేము మీ యొద్దకు పంపఁబడినారము అని ప్రవక్తలు పలికిరి. 15. "మీరును మావంటి మానవులే. మఱి దేవుఁడు ఏమియును పంపలేదు. మీరు అబద్ధములు పలుకుచున్నారు" అని వారు పలికిరి. 16. "మా ప్రభువు ఎఱుంగును. నిశ్చయముగా మేము మీ యొద్దకు పంపఁబడితిమి. 17. మఱి స్పష్టముగా సందేశము అందఁజేయుటయే మా విధి" అని ప్రవక్తలు పలికిరి. 18. "మేము మిమ్ము అపశకునముగా గ్రహించినారము. మీరు మానుకొననిచో మిమ్ముతప్పక రాళ్లతోఁగొట్టి చంపుదుము. మానుండి మీకుదుఃఖకరమైన బాధగలుగును" అని వారు (అవిశ్వాసులు) పలికిరి. 19. "మీ అపశకునము మీకే తగిలియున్నది. మీకు బోధించు దానిని మీరు అపశకునముగా గ్రహించుచున్నారా! అట్లు కాదు. మీరు మితిమీఱిపోవు జనులుగా నున్నారు" అని ప్రవక్తలు పలికిరి. 20. ఆ పురమునకు దూరముగ నున్నచోటునుండి ఒకఁడు పరుగెత్తుచు వచ్చి "ఓ నా జనులారా! మీరు ప్రవక్తలను అనుసరింపుఁడు. 21. మీతో బదులు అడుగనట్టి వారిని వెంబడించుఁడు. మఱి వారు సన్మార్గులుగా నున్నారు.